


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

MARCH 31- APRIL 06, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 112 | పేజీలు : 4





# ఏయూ మైదానాలు

**దాతల సహకారంతో అభివృద్ధి చేసిన ఏయూ**

**ఐదేళ్లలో వర్సిటీ మైదానాలకు కొత్తరూపురేఖలు**

**క్రీడల్లో విద్యార్థులకు ఆసక్తి పెంచుతున్న వైనం**

వివరాలు 2లో

## ఎన్ఎస్ఎస్ సేవలలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** సేవకుడే నాయకుడని, అటు వంటి నాయకులను తయారు చేయడమే జాతీయ సేవా పథకం లక్ష్యమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సమావేశ మందిరంలో రాజీవ్ గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ పాలసీ(శ్రీ పెరంబదూర్), ఏయూ జాతీయ సేవా పథకం సంయుక్తంగా విశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులకు యువజన హక్కులు న్యాయ సహాయం అంశంపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన ఇటీవల ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉయోగించు కోవాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థి దశలో ఎన్ఎస్ఎస్ ద్వారా నేర్చుకొనే సేవా దృక్పథం విద్యార్థుల భవిష్యత్ వ్యక్తిత్వానికి, సామాజిక పురోగతికి దోహదం చేస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ వైపు ఆకర్షితులు కావాలన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సేవలలో సాంకేతికతను జోడించాలన్నారు. అభివృద్ధిపై తరువాయి 2 లో

## ఏపీ పీజీ సెట్ నోటిఫికేషన్ విడుదల

**వివరాలు వెల్లడించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**దరఖాస్తుకు మే 4 చివరి గడువు.. జూన్ 10 నుంచి పరీక్షలు**




**ఏయూ న్యూస్, మార్చి :** ఏపీలోని విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలో పీజీ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష ఏపీ పీజీ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదలైంది. సెట్ కన్వీనర్ ఆచార్య జి. శశిభూషణరావు ఆధ్వర్యంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ నోటిఫికేషన్‌ను ఇటీవల ఆయని కార్యాలయంలో విష్కరించారు. పీజీ సెట్‌కు మే 4వ తేదీ వరకు ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఓసీ అభ్యర్థులు 850 రూపాయలు, బీసీ అభ్యర్థులు 750 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు 650 రూపాయలు దరఖాస్తు రుసుముగా చెల్లించాల్సివుంటుంది. మే 5వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు 500 రూపాయల ఆపరాధ రుసుముతోను, మే 16 నుంచి మే 25వ తేదీ వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుముతోను దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 31వ తేదీ నుంచి వెబ్సైట్ నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను తరువాయి 5 లో

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు ఏయూ ఘన నివాళి



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఘన నివాళులర్పించింది. ఆయని జయంతిని పురస్కరించుకొని ఏయూలోని విగ్రహాని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో పాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర భారతావని నిర్మాణంలో, సామాజిక అసమానతలు రూపుమాపడంలో బాబు జగ్జీవన్‌రావమ్ చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య కె.దుర్గ కుమారి, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య వి.విజయలక్ష్మి, వర్సిటీ ఆచార్యులు టి.షారోన్‌రాజు, కె.బసవయ్య, ఎంవీఆర్ రాజు, పి.ప్రేమానందం, పి.వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, డి.ఏ.నాయుడు, జి.వీర్రాజు, సుబ్బారావు, ఎస్సీ సంఘాల నాయకులతో పాటు పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# క్రీడలకు ఉపయుక్తంగా

# ఏయూ మైదానాలు

**ఏయూ న్యూస్, మార్చి :** ఏయూ మైదానాలు విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దే ప్రక్రియ వేగంగా జరుగుతొంది. ఇప్పటికే ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో మైదానాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెచ్చిన వర్సిటీ స్థానిక ప్రజలు, విద్యార్థులకు ఉపయుక్తంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు పనులు నిర్వహిస్తోంది. దశాబ్దాలుగా అసాంఘిక శక్తు లకు అడ్డాగా.. తుప్పలతో నిండిన స్థలాలను దాతల సాయంతో విద్యార్థులకు ఉపయోగపడేలా వర్సిటీ అధికారులు తీర్చిదిద్దు తున్నారు. ఈ మైదానాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అయితే కొంత మంది వ్యక్తులు ఏయూలోని మైదానాలను డంపింగ్ యార్డుల్లా మారాయంటూ చేస్తున్న తప్పుడు ప్రచారం పై వర్సిటీ వర్గాలు మండిపడుతున్నాయి. ఈ మేరకు ఏయూ ఇంజినీరింగ్ విభాగం డీన్ ఆచార్య కె.శ్రీనివాసరావుతో పాటు పలువురు వర్సిటీ ఇంజినీర్లు ఈ ఆరోపణలపై స్పందించారు. విద్యార్థులకు, ప్రజలకు ఉపయుక్తంగా వర్సిటీ మైదానాలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇందుకు విరుద్ధంగా కొందరు వర్సిటీపై చేస్తున్న ఆరోపణలను ఖండించారు.

## వేల మంది వినియోగించుకుంటున్నారు



నూతనంగా అభివృద్ధి చేసిన మైదానంలో నిత్యం వేలాది మంది వినియోగించుకుంటున్నారు. విద్యార్థులతో పాటు స్థానికులు నిత్యం వాకింగ్ వస్తున్నారు. వారి కోసం ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్‌ను సైతం అభివృద్ధి చేశాం. వర్షాకాలంలో మైదానంలో మట్టి కోతకు గురవకుండా రక్షణ గోడను నిర్మిస్తాం. నగర ప్రజలకు ఉపయుక్తంగా నిలుస్తున్న ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తప్పుపట్టడాన్ని చూస్తే.. ఏయూపై బురదజల్లే ప్రయత్నంగానే ఇదంతా జరుగుతుందనే సందేహం కలుగుతోంది. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు, కథనాలు మానుకోవాలి.

**– ఆర్.శంకరరావు, యూనివర్సిటీ చీఫ్ ఇంజినీర్**

## రక్షణ గోడల నిర్మాణానికి ఉపయోగిస్తాం



మైదానాలను మరింత అభివృద్ధి చేయడానికి మట్టిని వినియోగిస్తాం. విలువైన రాయిని వర్సిటీ భవనాల నిర్మాణం, భూముల పరిరక్షణకు అవసరమైన ప్రహరీ నిర్మాణానికి ఉపయోగిస్తాం. హాస్టళ్ల చుట్టూ రక్షణ గోడలను ఈ రాయితో నిర్మించడం సాధ్యపడుతుంది. దీన్ని వక్రీకరించడం, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కొందరు ఆరోపణలు చేయడం సరికాదు. విశ్వవిద్యాలయం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా వర్సిటీ అధికారులు మైదానల అభివృద్ధికి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

**– డి.రాజశేఖర్ రాజు,**
**డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్**

## వర్సిటీకి ఆర్థిక భారం లేకుండా



వర్సిటీ మైదానాలు అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయి. వర్సిటీపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా.. దాతల సహకారంతో మైదానాలను అభివృద్ధి చేస్తున్నాం. శతాబ్ది ఉత్సవాలకు చేరువవుతున్న సమయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా సదుపాయాలను కల్పించే ప్రయత్నం జరుగుతోంది. దీనిపై కొందరు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు అందరూ సహకరించాలి.

**– ఆచార్య కె.శ్రీనివాసరావు, డీన్,**
**ఏయూ ఇంజినీరింగ్ వర్సు**





ఏపప ఆధ్వర్యంలో...

# బీచ్ క్లీనింగ్







**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ ఉత్సాహంగా జరిగింది. వైజాగ్ బీచ్ క్లీన్ అప్ పేరిట అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విశాఖ సాగరతీరంలోని కలాం వ్యూ పాయింట్ ప్రాంతంలో ఆసోసియేషన్ ప్రతినిధులు, వైజాగ్ వలంటీర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయా పరిసరాలను శుభ్రపరిచారరు. 35 మంది వలంటీరన్లు 34 బ్యాగ్‌ల చెత్త, ప్లాస్టిక్‌ను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ డాక్టర్ ఈ.శంకరరావుతో పాటు ఏయూ ఆచార్యులు, పూర్వ విద్యార్థుల సంఘం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ వారం డాక్టరేట్లు

## పెంట అప్పారావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పెంట అప్పారావుకు డాక్టరేట్ లభించింది. ఏయూ భౌతిక శాస్త్ర విభాగంలో 'ఇన్వెస్టిగేషన్ ఎమ్మై ఎట్ డవల్పింగ్ ఏన్ అక్యూరేట్ కోబల్ట్ జింక్ నానోఫెర్రైట్ కాంపోజిషన్ ఫర్ సల్ఫ్ రెగ్యూలెటెడ్ మ్యాగ్నెటిక్ హైపర్థరమై' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో పెంట అప్పారావుకు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.సమత, ఆచార్య కె.హనుమంత్‌రావుల పర్యవేక్షణలో పెంట అప్పారావుకు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు పెంట అప్పారావుకు అభినందనలు తెలియజేశారు.

## సత్తిబాబుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి గేదెల సత్తిబాబుకు డాక్టరేట్ లభించింది. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ నందు సోషల్‌వర్కు విభాగంలో 'ఏ స్టడీ ఆన్ ద వొకేషన్‌ల్ ట్రైనింగ్ ఫర్సన్స్ విత్ డిజయాబులిటీస్ ఇన్ నార్త్ కోస్తల్ ఏరియా ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సత్తిబాబు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య టి.శోభశ్రీ పర్యవేక్షణలో సత్తిబాబు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌తో పాటు ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సత్తిబాబుకు అభినందనలు తెలియజేశారు.

## రాలియెంగోనే టెబెసీ కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి రాలియెంగోనే టెబెసీ కు డాక్టరేట్ లభించింది. ఏయూ ఇన్విరాన్‌మెంటల్ సైన్సస్ విభాగం ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం రాలియెంగోనే టెబెసీకి ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో రాలియెంగోనే టెబెసీ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఇన్విరాన్‌మెంటల్ సైన్సస్ విభాగ ఆచార్యుల పర్యవేక్షణలో రాలియెంగోనే టెబెసీ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు రాలియెంగోనే టెబెసీ కు అభినందనలు తెలియజేశారు. పలువురు విదేశీ విద్యార్థులు సైతం ఇన్విరాన్‌మెంటల్ సైన్సస్ రాలియెంగోనే టెబెసీ కి డాక్టరేట్ లభించడం పట్ల హర్షం తెలియజేశారు.

# ఎన్ఎస్ఎస్ సేవలలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి





▶▶ మొదటి పేజీ తరువాయి

అవగాహన, సామాజిక చైతన్యం దిశగా ప్రజలను ముందుకు నడిపిస్తూ నాయకత్వ లక్షణాలపై విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రచార మాధ్యమాలలో సేవలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. గౌరవ అతిథిగా డీఎస్ఎన్ఎల్ పూర్వ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ మాట్లాడుతూ యువత ప్రజాస్వామ్యాన్ని బలో పేతం చేయాలన్నారు. ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ హక్కులు-విధులకు విడదీయరాని సంబంధం కలిగి ఉందన్నారు. అనంతరం యువజన విధానం డ్రాఫ్ట్ 2023 అంశంపై ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, సమాచార హక్కు చట్టం-యువత పాత్రపై డాక్టర్ కె.పల్లవి, ప్రాథమిక హక్కులు-ఆదేశ సూత్రాలు- ప్రాథమిక విధులపై వై.సత్యనారాయణ కీలకోపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, జిల్లాలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు 40 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను సత్కరించారు.

**ముగిసిన ఎన్ఎస్ఎస్ శిక్షణా కార్యక్రమం**

బాల్యవివాహాలు బాలల పాలిట శాపాలని డాక్టర్ దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుధ అన్నారు. స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సెమినార్ హాల్లో ప్రోగ్రాం అధికారులకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న యువజన హక్కులు-న్యాయ సహాయం అనే శిక్షణా కార్యక్రమంలోని రెండవ రోజైన శుక్రవారం నాడు బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 పై ఆమె ప్రసంగిస్తూ- బాల్యవివాహాలను నిషేధించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. అనంతరం బాల కార్మిక నిషేధ చట్టంపై ఆచార్య ఎన్.నిర్మల, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏక్ట్ - 2000 పై డాక్టర్ దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ సి.పి. నందిని, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిషేధ చట్టం- 2013 పై ఆంధ్ర విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి కీలక ప్రసంగాలు చేశారు. అంతకుముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అంతా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలను జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాధ్ సమన్వయ పరచగా , డాక్టర్ పల్లవి కన్వీనర్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో 40 మంది ప్రోగ్రాం అధికారులు, జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో లక్ష్యం వైపు అడుగులు వేయండి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వ విద్యాలయ తెలుగు విభాగం మొదటి సంవత్సర స్నాతకోత్తర విద్యార్థులు యం ఏ తెలుగు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలను నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ , కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో నిరాశ నిస్పృహలు వదిలి ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు. తెలుగు విభాగ ఆచార్యులు సాహిత్య విలువలతో పాటు మానవీయ, నైతిక విలువలు అందజేస్తూ సమాజాభివృద్ధికి మానవ వనరుల పురోభివృద్ధికి పాటు పడుతున్నారని కొనియాడారు. విద్యార్థి దశ క్లిష్టతరమైనదని ఈ సమయంలోనే విద్యార్థులు అనేక వ్యసనాలకు ఆకర్షితులౌతారని అటువంటి వ్యసనాలకు లోనుకాకుండా విద్యాభివృద్ధికై పాటుపడి తల్లిదండ్రులకు, విద్యా సంస్థలకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య జి యోహాన్ బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న, అయ్యగారి సీతారత్నం, బూసి వెంకటస్వామి,డా కట్టెపోగు రత్నశేఖర్, పెండ్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### గణిత విభాగంలో

## అంతర్జాతీయ సదస్సు ముగింపు




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర యూనివర్సిటీలోని గణిత శాస్త్ర విభాగంలో ఉత్తరాంధ్ర సొసైటీ ఫర్ మ్యాథమెటికల్ సైన్సెస్, ప్రొఫెసర్ ఎస్ మీనాక్షి సుందరం మెమోరియల్ సొసైటీ , ఆంధ్ర విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగము సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ గణిత సదస్సు ముగిసింది. ఈ ముగింపు సదస్సుకు గణిత శాస్త్ర విభాగాధిపతి ఆచార్య పి.అనురాధ కామేశ్వరి అధ్యక్షత వహించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉన్న ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు సదస్సు లో పాల్గొన్న డెలిగేట్స్, మరియు వక్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య జి.వి.ఆర్.బాబు మాట్లాడుతూ ఎలాంటి సదస్సులు పరిశోధన చేయడంలో ఆసక్తిని పెంచుతాయన్నారు. విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ పి.అవదాని, ప్రొఫెసర్ ఎన్ వి ఈ ఎస్ మూర్తి గౌరవ అతిథులుగా హాజరై గణితం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. సదస్సులో గణిత శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ పిడి ఎన్ శ్రీనివాసు, ప్రొఫెసర్ జి.నానాజీరావు, ప్రొఫెసర్ ఎస్.రవికుమార్, ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణ, విశ్రాంత్ ఆచార్యులు ప్రొఫెసర్ కెపిఎస్ శాస్త్రి, ప్రొఫెసర్ కేకేఎం శర్మ వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, వివిధ యూనివర్సిటీ కి చెందిన రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారు.

## ఏయూ విద్యార్థికి వీసీ అభినందనలు



**ఏయూ న్యూస్, మార్చి :** సొసైటీ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన సింపోజియంలో ఏయూ జియోఫిజిక్స్ విభాగానికి చెందిన బొమ్మి ప్రేమ రాజు ఇటీవల పాల్గొన్నారు. 'బొగ్గు నిల్వలో జియోసైన్సెస్ పాత్ర' అనే అంశంపై సొసైటీ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ ముంబాయి వేదికగా మార్చి 19 నుంచి 21 వరకు ఈ సింపోజియంను నిర్వహించింది. ఈ సింపోజియంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం తరపున ప్రేమ రాజు పాల్గొని పోస్టర్ ప్రెజెంటర్‌తో ఆకట్టుకోవడంతో పాటు ప్రతిష్టాత్మక ఈ సదస్సు నుంచి పార్టిసిపేషన్ సర్టిఫికేట్ కూడా పొందాడు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా ఇటీవల ఆయన కార్యాలయంలో కలవడంతో వీసీ ప్రేమరాజుకు అభినందనలు తెలియజేశారు. పరిశోధన రంగంలో మరింత ముందుకు సాగాలని, ఆవిష్కరణలు దిశగా కృషి చేయాలని వీసీ మార్గనిర్దేశం చేశారు.

## ఏయూ వృక్షశాస్త్ర విభాగానికి బీఎస్ఐ ప్రాజెక్టు




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగానికి బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నూతన ప్రాజెక్టును మంజూరు చేసింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఏయూకు చేరాయి. వీటిని విభాగ ఆచార్యులకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అందజేసి అభినందించారు. ప్రాజెక్టులో భాగంగా అంతరించిపోతున్న స్థానిక వృక్షజాతులను సేకరించి ఏయూ వృక్షశాస్త్ర విభాగంలో నర్సరీలో సంరక్షిస్తారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏయూలో వసతులు, వనరులను ప్రత్యక్షంగా పరిశీలించి అనంతరం ఈ ప్రాజెక్టును మంజూరు చేసింది. పర్యావరణ పరిరక్షణతో అనుసంధానమైన అంశంపై పనిచేయడం మంచి పరిణామమని వీసీ ప్రసాదరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ సందర్శకులకు, విద్యార్థులకు, పరిశోధకులకు ఒక విజ్ఞాన కేంద్రంగా ఈ ప్రాజెక్టు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్లు ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య బి.సుజాత, ఆచార్య పి.కె.రత్నకుమార్, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక, ఆచార్య బి.సంధ్యశ్రీ, ఆచార్య పి.బలరామ్, డాక్టర్ జె.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ యువజనోత్సవాల్లో

## వర్సిటీ విద్యార్థులకు పతకాలు



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** 37వ నేషనల్ యూత్ ఫెస్టివల్‌లో ఏయూ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులు సత్తా చాటారు. పోటీలో రెండు విభాగాలలో పతకాలు సాధించారు. పంజాబ్ రాష్ట్రం లూథియా నాలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఇటీవల ఈ యువజనోత్సవాలు జరిగాయి. ఈ పోటీల్లో ఏయూ విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. చిత్రకళా విభాగ విద్యార్థి కె.నాగ మణికంఠ క్లే మోడలింగ్ (మృణ్మయ శిల్పాలు) తయారీ విభాగంలో మూడో స్థానాన్ని, అదే విభాగానికి చెందిన విద్యార్థులు జె.రంగబాబు, యు.ఎం.ఎస్ నవ్య, బి.ఝాన్సీ, కె.రేణుక ఇన్‌స్టాలేషన్ పోటీలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఇటీవల అభినందనలు తెలివయజేశారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన ఏయూ ప్రతిభను ఇనుమడింపచేసే విధంగా విద్యార్థులు రాణించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల పిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ వార్డెన్ ఆచార్య వీర్రాజు, విభాగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీకృష్ణకు యోగ చికిత్స పురస్కారం



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా విభాగం గౌరవ ఆచార్యులు డాక్టర్ చందన శ్రీ కృష్ణకు యోగ చికిత్స ఆచార్య పురస్కారం లభించింది. ఇండియన్ యోగా అసోసియేషన్ డాక్టర్ శ్రీ కృష్ణ సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ కృష్ణను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. యోగాతో రోగాలను మాన్పేంచే దిశగా డాక్టర్ శ్రీ కృష్ణ పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ యోగా కేంద్రం గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు. భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బూసి వెంకటస్వామికి ఉగాది పురస్కారం




## అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో చెన్నైలోని మెరీనా ఆవరణలో రజతోత్సవ ప్రాంగణ సమావేశ మందిరంలో జరిగిన శ్రీక్రోధి ఉగాది వేడుకలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగ ఆచార్యులు డాక్టర్ బూసి వెంకటస్వామి ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ గేయరచయిత శ్రీ భువనచంద్ర గారి చేతులమీదగా వెంకటస్వామి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భువనచంద్ర మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యాలకు సేవ చేయటం అందరికీ సాధ్యంకాదని అది కొద్ది మందికే సాధ్యమౌతుందని అటువంటి వారికే అవార్డులు రివార్డులు వరిస్తాయని డాక్టర్ బూసి వెంకటస్వామి ఆ కోవకు చెందినవారని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటస్వామి ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డినికి మర్యాద పూర్వకంగా కలవడంతో ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య వీర్రాజుతో పాటు పలువురు సాహిత్యాభిమానులు వెంకటస్వామికి అభినందనలు తెలియజేసారు.




# ఏపీ పీజీ సెట్ నోటిఫికేషన్ విడుదల

▶▶ మొదటి పేజీ తరువాయి

డౌన్లోడీ చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. పూర్తి వివరాలకు ఏపీ పీజీ సెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఓ.ఎస్.డి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నాడు. సకాలంలో సెట్ పరీలు నిర్వహించడంతో పాటు పరీక్షల ఫలితాలు విడుదల చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కన్వీనర్‌కు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచించారు.

## యోగ విభాగంలో

# ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ విభాగంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు యోగ విభాగాధిపతి ఆచార్య రమేష్‌బాబు శనివారం ప్రకటన విడుదల చేశారు. జీర్ణ, గ్యాస్ట్రిక్ సమస్యలకు సంబంధించిన సమస్యలపై ఈ శిభిరం ద్వారా పరిష్కారం అందించనున్నట్లు తెలిపారు. కేజీహెచ్ ఆయుర్వేధ వైద్యుడు, సీనియర్ విశ్రాంత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.ఈశ్వరరావు ఈ వైద్య శిబిరం ద్వారా వ్యాదిగ్రస్తులకు చికిత్స అందిస్తారన్నారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యహ్నం 12 గంటల వరకు ఈ వైద్య సేవలను వినియోగించుకోవచ్చన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ యోగ విలేజ్‌లో ఈ వైద్య శిబిరం జరుగుతుందని వెల్లడించారు.

## జియో ఫిజిక్స్ విద్యార్థులకు

# ఉపకార వేతనాలు అందజేత




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఫిజిక్స్ విభాగ విద్యార్థులకు ఓఎన్‌జీసీ విశ్రాంత డిప్యూటి జనరల్ మేనేజర్ ఎన్.చంద్రబాబు ఉపకార వేతనాలను అందించడానికి ముందుకు వచ్చారు. శనివారం విభాగంలో విద్యార్థులకు రూ.16 వేలు ఉపకార వేతనాలుగా అందజేశారు. ప్రతీ నెల విభాగంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రూ.3 వేలు ఉపకార వేతనంగా అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఏయూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉపకార వేతనాలను అందించడానికి ముందుకొచ్చిన ఓఎన్‌జీసీ విశ్రాంత అదికారి చంద్రబాబుని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ప్రతిభ కలిగి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇటువంటి సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జియో ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య సి.వి నాయుడుతో పాటు విభాగ ఆచార్యులు త్రినాధరావు, జగన్నాధరావు, జి.శ్రీనివాసరావు,ఎం.జె.ప్రకాష్, ఆనంద్ పాల్గొన్నారు.

## ఏయూ విద్యార్థులకు

# ఉపాధి అవకాశాలు అందించండి




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ప్రతిభావంతులైన ఏయూ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి కోరారు. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో న్యూట్రికో సౌత్ ఏషియా సంస్థ ఎండీ డాక్టర్ సౌరభ్ శేఖర్ నేతృత్వంలోని సంస్థ ప్రతినిధులు ఏయూ ఉన్నతాధికారులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకోవడం, ఏయూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థులకు ఉన్నత ఉద్యోగులు కల్పించాలిని వీసీ కోరారు. ఏయూ తరపున సౌరభ్ శేఖర్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య షారోనురాజు, ఎంఎల్‌ఆర్ విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422